RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఖరారు: 10 రోజుల పాటు యూకే, అమెరికాల్లో పర్యటన 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 199 | ఆగస్టు 19 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 199 | August 19 Wednesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## ఇందిరమ్మ ఇళ్లకు

## రూ.230కే సిమెంట్ బస్తా

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'లో తెలంగాణ గృహ నిర్మాణ శాఖ భాగస్వామ్యం కావలసిందిగా సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కో సిమెంట్ బస్తాను రూ.230కే సరఫరా చేసేందుకు అంగీకరించాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో మంజూరు చేసిన 4.50 లక్షల ఇళ్లలో ఇప్పటికే 85 శాతం ఇళ్ల శ్లాబుల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ దశల్లో వేగంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఆత్మగౌరవం కోసం పోరాడిన

# గొప్ప యోధుడు

**ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ .. సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జనసంఘర్షణ :** సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొనియాడారు. పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని సీఎం మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అమరవీరుల స్తూపానికి ఉన్నంత ప్రాధాన్యత సర్వాయి పాపన్న విగ్రహానికి కూడా దక్కుతుందని తెలిపారు. బీసీ నేతలు, గౌడ సంఘాల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డు సమీపంలో పర్యాటక భవనాన్ని తొలగించి మరీ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసంగంలోని ప్రధాన ముఖ్యాంశాలు: బహుజనులకు అధికారం: కేసీఆర్

➤ మిగతా 2వ పేజిలో..

## ఎర్రకోట ప్రసంగంపై విమర్శలు

### సోషల్ మీడియాలో 'దిమాగీ నక్సల్' హల్‌చల్




**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**

దేశంలో సాయుధ నక్సలిజాన్ని అంతమొందించామని, అయితే 'దిమాగీ నక్సల్స్' (బ్రెయిన్ నక్సల్స్) మాత్రమే మిగిలారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కొత్త చర్చకు దారితీశాయి. గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యల ఆధారంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆవిర్భవించినట్లే, ఇప్పుడు ప్రధాని వ్యాఖ్యల అనంతరం సోషల్ మీడియా వేదికగా 'దిమాగీ నక్సల్' పేరిట ఖాతాలు వెలిశాయి. ప్రధాని మోదీ ప్రసంగించిన 24 గంటల్లోనే ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రారంభమైన 'దిమాగీ నక్సల్ జనతా పార్టీ' ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో దాదాపు 1.81 లక్షల మంది, ఎక్స్‌లో 7,000 మందికి పైగా నెటిజన్లు వీటిని అనుసరించడం విశేషం. ఉపాధి, నిరుద్యోగ సమస్యలు: 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన సమయంలో

➤ మిగతా 2వ పేజిలో..

## ఎల్‌నినో నేపథ్యంలో ప్రతి నీటి

# చుక్కనూ కాపాడుకోవాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ జనసంఘర్షణ :** ఎల్‌నినో పరిస్థితులు మరియు వర్షాకాలంలో నెలకొన్న అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తూనే, అందుబాటులో ఉన్న జలాలతో ఖరీఫ్ పంటలను కాపాడాలని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జలసౌధలో జలాశయాల నీటిమట్టాలు, సాగునీటి ప్రణాళికలపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

భవిష్యత్తులో వచ్చే వర్షాలు, వరదలపై ఊహాజనిత అంచనాలతో కాకుండా జలాశయాల్లో ప్రస్తుతం వాస్తవంగా ఉన్న వినియోగయోగ్యమైన నీటి ఆధారంగానే నీటి విడుదల నిర్ణయాలు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.

జలాశయాల్లో నీటి నిల్వలు: కృష్ణా బేసిన్‌లోని ప్రధాన ప్రాజెక్టుల్లో మొత్తం సామర్థ్యంలో 76.63% (746.12 టీఎంసీలు), గోదావరి బేసిన్‌లో 68.1% (208.38 టీఎంసీలు) నీటి నిల్వలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు: సాగర్‌లో ప్రస్తుతం 164 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇంకా 47% వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. ఎడమ కాలువ కింద ఉన్న 6.4 లక్షల ఎకరాల ఆయకట్టుకు జాగ్రత్తగా నీటిని కేటాయించాలని

➤ మిగతా 2వ పేజిలో..

## ఉరిశిక్షకు ప్రత్యామ్నాయాలపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**

తీవ్ర నేరాలకు పాల్పడి మరణశిక్ష పడిన దోషులకు ఉరి వేసే విధానానికి స్వస్తి పలికి, నొప్పి లేని ఇతర సులువైన మార్గాల్లో శిక్షను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన పిటిషన్ (పిల్)ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ విజ్ఞప్తిని కొట్టివేసింది.

భారతీయ శిక్షా స్మృతి ప్రకారం మరణశిక్ష పడిన వారికి సెక్షన్ 354(5) కింద ఉరి తీయడం సుదీర్ఘకాలంగా కొనసాగుతోంది. అయితే ఈ పాత పద్ధతికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్లు ఇవ్వడం లేదా

➤ మిగతా 2వ పేజిలో..

## ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడు

**మొదటిపేజీ తరువాయి..** పాలనలో కుటుంబ సభ్యులకే పదవులు దక్కాగా, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులు, బహుజనులకు ప్రాధాన్యతనిచ్చి శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులు ఇచ్చామని సీఎం వివరించారు. గీత కార్మికులకు భరోసా: అర్హులైన గీత కార్మికులకు పెన్షన్లు అందించడంతో పాటు, ఇరిగేషన్ కాలువల గట్లపై ఈత, తాటి చెట్లను పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 2029లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే: డీలిమిటేషన్ పూర్తయితే రాబోయే ఎన్నికల్లో 117 స్థానాలు గెలుచుకుని 2029లో మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలు: గత ప్రభుత్వం చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని తట్టుకుంటూనే, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ఇందిరమ్మ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎర్రకోట ప్రసంగంపై విమర్శలు

**మొదటిపేజీ తరువాయి..** ఉద్యోగాల కల్పన, అవినీతి నిర్మూలన, తయారీ రంగం విస్తరణపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షల అక్రమాలు: ఇటీవల 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల్లో అక్రమాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నెలల తరబడి ఆందోళనలు చేస్తున్నా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రశ్నించే హక్కు: సమస్యలకు పరిష్కారం యువతలోనే ఉందంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు పాలనా బాధ్యతల నుంచి తప్పించుకునేలా ఉన్నాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. యువతను 'వికసిత భారత్' నిర్మాణంలో భాగస్వాములను చేయాలంటే వారికి సరైన నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.
కేవలం విద్యార్థుల సమస్యలే కాకుండా నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, విదేశీ అప్పులు, దర్యాప్తు సంస్థల స్వతంత్రతపై వస్తున్న సందేహాలను ప్రశ్నించే హక్కు పౌరులకు ఉందని, విమర్శలను, ప్రశ్నలను అణచివేయడం సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పుట్టుకొచ్చిన ఈ కొత్త ఖాతాలు ప్రశ్నించే గొంతుకకు చిహ్నంగా మారాయి.

## ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

**త్వరలోనే ఉద్యమకారుల గుర్తింపునకు చర్యలు**

**చైర్మన్ డాక్టర్ కె. కేశవరావుతో కమిటీ సభ్యులభేటీ..**

**ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా,**

**సంక్షేమ విధివిధానాలపై కీలక సమీక్ష**

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు గారి నివాసంలో కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కీలక భేటీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.
ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13,000 మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన 'చర్చలపై ఒక ముసాయిదా నోట్' పై ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు.
సేకరించిన క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం ఉద్యమకారులను క్రింది గ్రూపులుగా గుర్తించే విధానాన్ని కమిటీ ప్రాథమికంగా పరిశీలించింది. మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు): ఉద్యమ క్రమంలో అమరులైన వారు సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది. మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం.
రెండవ కేటగిరీ (గాయపడిన ఉద్యమకారులు): పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు మరియు ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు. మూడవ కేటగిరీ (జైలు జీవితం గడిపిన వారు): తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ,
రిమాండ్, తీవ్ర జైలు శిక్షలు అనుభవించిన విద్యార్థులు, ఉద్యమకారులు.
నాల్గవ కేటగిరీ (కేసులు నమోదైన వారు): నాటి ఉద్యమ సమయంలో క్రిమినల్ కేసులు, బెయిలబుల్/నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులు. ప్రత్యేక కేటగిరీలు (సంస్థాగత / క్రియాశీలక శ్రేణులు): కేసులు నమోదు కానప్పటికీ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్-ధామ్ కళాకారులు మరియు వివిధ సంస్థల సభ్యులు. ఉద్యమకారులకు ఈ మూడు విధానాల్లో గౌరవం దక్కాలని కమిటీ స్పష్టం చేసింది. ఉద్యోగులు మరియు వసతి కలిగిన వారు కేవలం 'గుర్తింపు కార్డు / ప్రశంసా పత్రం' ఆశిస్తుండగా.. నిరుపేద, నిరుద్యోగ యువత 250 గజాల ఇంటి స్థలం, నిర్మాణానికి ఆర్థిక సాయం, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పిల్లలకు ఉచిత విద్య, స్వయం ఉపాధి రుణాలు కోరుతున్నారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమ పథకాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడంతో పాటు శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం చైర్మన్ కేకే, కమిటీ సభ్యులు తదుపరి చేపట్టవలసిన చర్యలను ఖరారు చేశారు. ఉద్యమకారులు దరఖాస్తు చేసుకోవడానికి త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ / పోర్టల్ ద్వారా అవకాశం కల్పిస్తారు. పారదర్శకమైన ఆన్‌లైన్ దరఖాస్తు నమూనాను సిద్ధం చేయడం జరుగుతంది. శాసనసభ్యులు , శాసనమండలి సభ్యులతో విస్తృత స్థాయి చర్చలు జరపడం. మిగిలి ఉన్న ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులతో సంభాషణలు పూర్తి చేయడం. ఇప్పటివరకు జరిగిన అన్ని చర్చల సమగ్ర నివేదికను, మినిట్స్‌ను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఖరారు: 10 రోజుల పాటు యూకే, అమెరికాల్లో పర్యటన

**హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 10 రోజుల పాటు విదేశాల్లో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. విద్య, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆయన యూకే, అమెరికా దేశాలలో పర్యటించనున్నారు. ఆగస్టు 20న అర్ధరాత్రి ఢిల్లీ నుంచి బయలుదేరి లండన్ చేరుకోనున్న సీఎం, పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు మరియు వ్యాపార ప్రతినిధులతో వరుస సమావేశాల్లో పాల్గొంటారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని బ్లావాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌తో పాటు యూనివర్సిటీ ఆఫ్ లండన్, లండన్ బిజినెస్ స్కూళ్లను ఆయన సందర్శిస్తారు. అంతేకాకుండా ఎమిరేట్స్ స్టేడియంలో నిర్వహించే ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో కూడా పాల్గొంటారు.
యూకే పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అమెరికాలోని బోస్టన్ చేరుకుంటారు. అక్కడ ప్రసిద్ధ హార్వర్డ్ యూనివర్సిటీ, ఎంఐటీ (మీట) క్యాంపస్‌లను సందర్శించి పలువురు ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్‌లో నాథ్-ఈస్టర్న్, వర్జీనియా టెక్ వర్సిటీల ప్రతినిధులతో సమావేశమైన అనంతరం, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నిర్వహించే 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ విదేశీ పర్యటన ముగించుకుని ఆగస్టు 30వ తేదీన సీఎం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

## ఎల్‌నినో నేపథ్యంలో ప్రతి నీటి చుక్కనూ కాపాడుకోవాలి

**మొదటిపేజీ తరువాయి..** సూచించారు. సింగూరు, ఎస్ఎల్‌బీసీ పనులు: సింగూరు ప్రాజెక్టు భద్రత, మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకం పనుల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలన్నారు. ప్రాజెక్టుల వారీగా సమీక్ష: వైరా, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, దేవాదుల వంటి ప్రాజెక్టుల నీటి నిల్వలను సమీక్షించి, ప్రత్యామ్నాయ వనరులతో నింపే అవకాశం ఉన్న చోట సాగునీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
పోలవరం ముంపు, అంతర్రాష్ట్ర వివాదాలు: పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ భూభాగంపై పడే ముంపు ప్రభావంపై ఐఐటీ నిపుణులతో శాస్త్రీయ ఆధారాలు సిద్ధం చేయాలని, ట్రిబ్యునల్ మరియు సుప్రీంకోర్టులోని అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్టమైన వాదనలు వినిపించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## ఎన్టీఆర్ పార్టీ పెట్టాకనే బిసిలకు పెద్దపీట

**అసెంబ్లీలో అప్పుడే వారికి అగ్రపీఠం**

**అసెంబ్లి చర్చలో మంత్రి అచ్చన్నాయుడు**

**అమరావతి** బీసీలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే న్యాయం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం అసెంబ్లీలో బీసీ సాధికారత రిజర్వేషన్లపై మంత్రి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పార్టీ పెట్టాక బలహీనవర్గాలను అసెంబ్లీకి పంపారని.. స్థానిక సంస్థలలో 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 34 శాతం రిజర్వేషన్లను కల్పించారని గుర్తుచేశారు. గతంలో ఉన్న చట్టంలో మార్పు చేయాలంటే .. సవరణ చేయాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలపై దాడులు చేశారని, దమనకాండ చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి టీడీపీకి అండగా ఉన్న వర్గం బీసీలు అని అన్నారు. అందుకే బీసీలపై వైసీపీ కక్ష కట్టిందని విమర్శించారు. బలహీన వర్గాలకు అండగా ఉంటామని చెప్పి రిజర్వేషన్లను పెంచారని, అయితే చట్టాన్ని మార్పు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కొత్త జీవో ఇచ్చారని గత ప్రభుత్వంపై మంత్రి మండిపడ్డారు. ఆ రిజర్వేషన్లు వద్దు అని చెప్పి వైసీపీ సానుభూతిపరుడితోనే కోర్టులో కేసులు పెట్టించారన్నారు. కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే సుప్రీంకోర్టుకు వెళ్లలేదని... తద్వారా బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. నేడు కేబినెట్ సమావేశాన్ని ప్రత్యేకంగా పెట్టి స్థానిక సంస్థలలో
బీసీలకు రిజర్వేషన్ల కల్పనపై చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్ బస్తా

**మొదటిపేజీ తరువాయి..** ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. అలాగే 'క్యూర్' (జఖ=జు) పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులను విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడబోమని, సామాజిక బాధ్యతతో స్పందించి రూ.230కే సిమెంట్ బస్తాను అందించేందుకు ముందుకు వచ్చిన సిమెంట్ కంపెనీల యాజమాన్యాలకు మంత్రి పొంగులేటి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉరిశిక్షకు ప్రత్యామ్నాయాలపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

**మొదటిపేజీ తరువాయి..** ఇతర శాస్త్రీయ, నొప్పి లేని మార్గాలను ప్రవేశపెట్టాలని సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా పిటిషన్ దాఖలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరిస్తున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలపై స్పందించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, మరణశిక్ష అమలు చేసేందుకు ఉన్న విభిన్న మార్గాలపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో పరిశీలన జరుపుతోందని తెలిపారు. కాగా, ఇంజెక్షన్ల ద్వారా శిక్ష అమలు చేయడం ఎల్లప్పుడూ విజయవంతం కావడం లేదని మరొక సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా పేర్కొంటూ, దీనిపై ప్రత్యేక కమిటీని నియమించాలని కోరారు.

కేసును విచారించిన ధర్మాసనం ప్రస్తుతం ఉన్న రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటిస్తూనే, కీలక వ్యాఖ్యలు చేసింది. "ఇది ఈ అంశంపై అంతిమ తీర్పు కాదు. భవిష్యత్తులో శాస్త్రీయ ఆధారాలతో కూడిన ప్రత్యామ్నాయ మరణశిక్ష విధానాలు అందుబాటులోకి వస్తే వాటిని పరిశీలించవచ్చు. రాజ్యాంగ ధర్మాసనం కూడా దీనిపై సమీక్ష జరిపే అవకాశం ఉంది" అని అభిప్రాయపడింది. శాస్త్రీయ పద్ధతుల్లో మరణశిక్ష అమలు చేసే విషయంలో తుది నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛ కేంద్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## నిర్వాసితుల కాలనీలను డిసెంబర్ లోగా పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీలను డిసెంబర్ లోగా పూర్తిచేసి, నిర్వాసితులందరినీ కాలనీలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పోలవరం ప్రాజెక్ట్ పునరావాసం, కాలనీల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, కాలనీల నిర్మాణపనులపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాల ననుసరించి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను డిసెంబర్ లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులతో పాటు కాలనీలలో రోడ్లు, డ్రైనేజ్, అంగన్వాడీ, పాఠశాలలు, త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను నిర్వాసితులను కాలనీలకు తరలించే ముందుగానే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల ఏర్పాటు నిమిత్తం ఇంకా చేయవలసిన భూసేకరణను వెంటనే పూర్తిచేయాలన్నారు. భూసేకరణ లో అవకతవకలకు పాల్పడినా, కాలనీల నిర్మాణాల విషయంలో అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం, భూమికి భూమి పరిహారం అంశాలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ లు రమేష్, విజయరత్నం, గృహ నిర్మాణ శాఖ పిడి, భూసేకరణ విభాగం అధికారులు, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్

- గౌడులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.
- లేనిపక్షంలో తిరగబడాల్సి వస్తుంది.
- మెదక్ మున్సిపల్ మాజీ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18 (జన సంఘర్షణ)**
బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పసుపులేరు ఒడ్డున ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సామాజిక అసమానతలను ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గౌడ సమాజం హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో గౌడ సంఘం నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే గౌడ సమాజం తరపున తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. గౌడుల సమస్యలను పరిష్కరించి, హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కో కన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్,జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ.మల్లేశం,ఆర్కే శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, భీమరి.కిషోర్, నాయకులు





ఇందాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

- బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)**
మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని పసుపులేరు ఒడ్డున రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలమాలలు వేసి బి.సి.అధికారులు, బి.సి.కులసంఘాలు, ఇతర కులసంఘ నాయకులతో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత





చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలో అందించాలన్నారు. అణగారిన వర్గాల, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహనీయుడని కొనియాడారు.చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుని గాధలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్, బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ నరసింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, బిసి కుల సంఘ ప్రతినిధులు దామోదర్ గౌడ్ , జనార్దన్ గౌడ్, కృష్ణ గౌడ్, చింతకింది కృష్ణగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ ఇతర కుల సంఘాల ప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పెళ్లి పేరుతో సర్పంచ్ మోసం చేశాడని మహిళ ఫిర్యాదు

- బాధితురాలి ఫిర్యాదుపై అధికారులు స్పందించాలని వినతి..
- సర్పంచ్‌కు హెచ్చరికలు జారీ చేయాలని డిమాండ్

**బోధన్,/ ఆగస్టు 18/ (జన సంఘర్షణ):**
పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ బోధన్ మండలం జల్లపల్లి ఫారం గ్రామ సర్పంచ్ దస్తగిరిపై ఓ మహిళ బోధన్ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడని, అనంతరం అబార్షన్ చేయించాడని బాధితురాలు ఆరోపించారు. ప్రస్తుతం సర్పంచ్ బెయిల్‌పై బయటకు వచ్చి తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆమె ఆర్డీవోకు విన్నవించారు.. సర్పంచ్ పదవిలో కొనసాగుతున్నంతకాలం తనకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, తనకు రక్షణ కల్పించడంతో పాటు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధికారుల హెచ్చరికలు ఉండేనా?....**

బాధితురాలి ఫిర్యాదును అధికారులు సీరియస్‌గా










పరిగణించి, విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి బెదిరింపులు, వేధింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని సర్పంచ్‌ను హెచ్చరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, ఫిర్యాదుదారురాలికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే, మహిళ చేసిన ఆరోపణలపై అధికారిక విచారణలో.... వాస్తవాలు తేలాల్సి ఉంది. సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణలపై ఆయన వివరణ కూడా వెలువడాల్సి ఉంది.

# బోధన్‌లో చెట్ల నరికివేతపై ఫిర్యాదు....

- అనుమతులు లేకుండా చెట్లు నరికివేశారని గ్రామస్థుల ఆరోపణ..
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి

**బోధన్, ఆగస్టు 18 (జన సంఘర్షణ):**
బోధన్ మండలం బర్దిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు నీడనిచ్చే చెట్లను అనుమతులు లేకుండా నరికివేశారని గ్రామస్థులు ఆరోపించారు. విద్యుత్ తీగలకు ఇబ్బంది ఉంటే చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించాల్సి ఉండగా, చెట్లను పూర్తిగా నరికివేయడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, చెట్ల నరికివేతకు బాధ్యులైన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు..... తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు బోధన్ ఆర్డీవో విజయకుమారికి వినతిపత్రం సమర్పించారు. అదే ప్రాంతంలో కొత్త మొక్కలను నాటించి, వాటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.



**అధికారుల హెచ్చరిక:...**

ప్రజా ప్రదేశాల్లో ఉన్న చెట్లను అనుమతులు లేకుండా నరికివేయడం లేదా ధ్వంసం చేయడం వంటి చర్యలను అధికారులు తీవ్రంగా పరిగణించాలి. చెట్ల తొలగింపు అవసరమైతే నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకుని మాత్రమే చర్యలు చేపట్టాలని, అక్రమంగా చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## రామాయంపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలు

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)**
మెదక్ జిల్లా రామాయపేటలోని ఎల్లమ్మ గుడి వద్ద బీసీ సంఘం మరియు గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. గౌడ సంగమ నేతలు కుల సంఘాల సభ్యులు, బీసీ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. మెట్టు గంగారాం గౌరవ అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా. పోచమ్మల గణేష్ అధ్యక్షుడు బీసీ యువజన సంఘం మెదక్ జిల్లా రామాయంపేట గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ గౌడ్.చింతల శేఖర్ ఉపాధ్యక్షులు బిసి యువజన సంఘం మెదక్ జిల్లా.పచ్చుంటి రాము అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం రామాయంపేట మున్సిపల్.కుమ్మరి కుమార్ అధ్యక్షులు దివ్యాంగుల సంఘం సంఘం మెదక్ జిల్లా.. శ్రీశైలం అధ్యక్షులు ధర్మారం గ్రామ బీసీ సంఘం. కన్నాపురం కృష్ణగౌడ్ యాదగిరి గౌడ్,ఈశ్వర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకులు రామాయంపేట గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించిన తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన దశరథం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)**



మెదక్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన దశరథం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్,గ్రామ ఉప సర్పంచ్ కృష్ణ,హనుమంతు, రాజు,మోహన్,కిరణ్, హరీష్,అశోక్,సురేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు ఘనంగా జరిపారు

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)**
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ తొలి రాజు బహుజన రాజాధికార పోరాట యోధుడు దొరలను అరాచకారులను మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్యబినాగరాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్ గుగ్గులోతు రవి,పుట్టి సందీప్,దేవుని రంజిత్, కో ఆప్షన్ మెంబెర్స్ మోబిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టి యాదగిరి, పచ్చుంటి రాములు, ఎర్రం సత్యం, యువ నాయకులు విరాట్ నరేష్ ,సుధీర్ గౌడ్, నితిన్ గౌడ్,అరవింద్, గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఘనంగా నిర్వహణ

- అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


**కామారెడ్డి, /ఆగస్టు 18 /(జన సంఘర్షణ) :**
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, గౌడ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళు లర్పించారు.



# ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్ ఉరేసుకుని ఆత్మహత్య

- మహబూబాబాద్‌లో విషాద ఘటన..
- ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల ఆరా

**మహబూబాబాద్, /ఆగస్టు 18/ (జన సంఘర్షణ):** మహబూబాబాద్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రూప్-2 ద్వారా డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం సాధించి, ప్రస్తుతం శిక్షణలో ఉన్న ఓ యువతి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం మేరకు డోలి సంధ్య గ్రూప్-2 పరీక్ష ద్వారా డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని రెవెన్యూ శాఖలో ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్‌గా శిక్షణ పొందుతున్నారు. ఇటీవల ఆమె తన స్వగ్రామానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు.... కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. అయితే సంధ్య ఆత్మహత్యకు కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులను పోలీసులు విచారిస్తూ ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్తుపై... ఎన్నో ఆశలు పెట్టుకున్న సంధ్య మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల్లో విషాదం నెలకొంది.



# స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడిచిన ఎస్సీ ఎస్టీలపై ఇంకా వివక్ష కొనసాగుతుంది

- రామాయంపేట మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ గుగులోతు రవి ఆరోపించారు.
- సొంత పాలకవర్గంలోనే ఇంత వివక్ష ఎందుకు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)** దళిత ప్రజల మీద ఇంకా కొనసాగుతున్న వివక్ష పేరుకే దళిత నాయకులు.వివక్షలో ఏమాత్రం తేడా లేదు. ఇటీవల రామయంపేట 3వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించాలి.అని ప్రశ్నించినందుకు సొంత పాలకవర్గంలో ఉన్న వారి కుటుంబ సభ్యుడు.చేసిన నిర్వాకం ఇలావుంది. రామాయంపేట మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ గుగులోత్ రవి ప్రశ్నించినందుకు. కానుకగా ఇలా కక్షసాధింపు చర్యగా భావిస్తున్నాము అని రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో కౌన్సిలర్ గుగులోత్ రవి మెకానిక్ షాప్ వద్ద మంగళవారం మున్సిపల్ సిబ్బంది ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సీసీ డ్రైనేజీ కట్టిన తరువాత షాప్ ముందు ఉన్న సీసీ నిర్మాణాన్ని తొలగించారు. దుకాణం ముందు భాగాన్ని ధ్వంసం చేశారు. ఒక్క విలువైన మిషన్ ను జెసిబితోటి ముందుకు జరిపినట్లు ఆరోపించారు. షాప్ వద్ద ప్రజలకు గాని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినా, మున్సిపల్ సిబ్బంది యంత్రాలతో వచ్చి సీసీ నిర్మాణాన్ని తొలగించారని, ఈ చర్యలో సుమారు రూ. 1.5 లక్షల విలువైన ఆయిల్ చేంజ్ మిషన్ కూడా దెబ్బతిన్నది. ఇలా సమాచారం ఇవ్వకుండా ఎందుకు దౌర్జన్యగా పడుచేసారు అని మున్సిపల్‌లో పని చేస్తున్న చల్మెడ ప్రసాద్ ని అడిగితే, వైస్ చైర్మన్ భర్త పేర్లు చెబుతున్నారు. వైస్ చైర్మన్‌ని అడిగితే ప్రసాద్ పేరు చెబుతున్నారు. మరి మేము ఎవరి మాట నమ్మాలి? సరైన సమాచారం లేకుండా పనులు చేయడం ఎందుకు? అసలు ఇట్టి రోడ్డు ఇంకా నిర్మాణానికి శంకుస్థాపనే కాలేదని తెలిపారు. ఎందుకు ఇంత కక్ష. ఒకవేళ అంత ఇబ్బంది ఉంటే సహచర కౌన్సలర్ రవికి చెబితే స్వచ్ఛందగా సహకరించే వారము కాదా ఆని ప్రసాద్‌ని ఆడిగితే నేను ఉద్యోగిని వైస్ చెర్మెన్ భర్త చెప్పింది. చేసాను ఏదన్నా ఉంటే వారితో మాట్లాడుకోండి అని సమాధానం చెబుతున్నాడు.
ఇదే విషయం వైఎస్ చెర్మెన్ భర్త ఇదే విషయము సంబంధించిన కౌన్సిలర్‌కి చెబితే ఆయన ముందు ఉండి దగ్గరుండి పని చేయించేవారు కదా. ప్రజలకు సరైన సమాచారం







ఇవ్వకుండా ఇలా ఒకరి మీద ఒకరు బాధ్యత నెట్టడం సరికాదు. ఇంత ఉన్నపళంగా ఇక్కడే మధ్యలో పని స్టార్ట్ చేయడం ఏంటి చేస్తే నిజామాబాద్.వైపు నుండి ఐన లేక హైదరాబాద్ వైపు నుండి ఐన మొదలుపెట్టాలి కానీ ఇలా కక్షసాధింపు చర్యలు భవ్య మేన.చేతనైతే బస్టాండ్ సమీపంలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న వద్ద వెడల్పు చేయండి.ఇతర పార్టీ కౌన్సలర్ లతో కుమ్ముకై సొంత పార్టీ ఎస్ టి,ఎస్ సి కౌన్సలర్ ల మీద వివక్ష సరైనది కాదు.ఈ దౌర్జన్యం అణిచివేత పార్టీ పెద్ద నాయకుల దృష్టికి తీసుకువెళ్తా.అతి త్వరలో దళిత ప్రజలు నాయకులు మేధావుల సమక్షంలో ఒక్క నిర్ణయానికి వస్తాము.ఇలాంటి దుశ్చర్యలు సహించేది లేదు.

## దుబ్బాకలో 32 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత...

- బొలెరో వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు.. ఇద్దరు అదుపులో



**దుబ్బాక/, ఆగస్టు 18 /(జనసంఘర్షణ):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంపై దుబ్బాక పోలీసులు కొరడా ఝళిపించారు. పట్టణ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా బొలెరో వాహనంలో తరలిస్తున్న 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దుబ్బాక ఎస్‌ఐ కీర్తి రాజు ఆధ్వర్యంలో ఈ నెల 14న మల్లయ్యపల్లికి వెళ్లే రహదారిలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పెద్ద చీకోడు గ్రామానికి చెందిన ఎండీ సాదిక్, మహ్మద్ మురాద్ బొలెరో వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా 32 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడింది. బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ సుమారు రూ. 60 వేల వరకు ఉంటుందని ఎస్‌ఐ తెలిపారు. ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, కొనుగోలు చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## మద్నూర్‌లో బైక్ దొంగల ముఠా అరెస్ట్..

- అమ్మేందుకు వెళ్తూ అడ్డంగా దొరికారు!
- రెండు బైక్‌లు చోరీ చేసి విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులకు చిక్కిన నిందితులు

**మద్నూర్, ఆగస్టు 18 (జనసంఘర్షణ):** బైక్‌లు చోరీ చేసి వాటిని అమ్మేందుకు వెళ్తున్న ఇద్దరు నిందితులను మద్నూర్ పోలీసులు పట్టుకున్నారు. డోంగ్లి, హాండేకలూర్ గ్రామాల్లో చోరీ చేసిన రెండు ద్విచక్ర వాహనాలను విక్రయిం చేందుకు పిట్లం వైపు వెళ్తుండగా మద్నూర్ శివారులో




పోలీసులు వలపన్ని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మద్నూర్ ఎస్‌ఐ మోహన్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి చేపట్టిన తనిఖీల్లో.. దేగ్లూర్ గ్రామానికి చెందిన జాదవ్ అజయ్, షేక్ అయాన్ పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి డోంగ్లి, హాండేకలూర్ గ్రామాల్లో రెండు బైక్‌లను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన వాహనాలను విక్రయించేందుకు పిట్లం వైపు... తరలిస్తుండగా మద్నూర్ శివారులో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**అధికారుల హెచ్చరిక...**

ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. వాహనాలను నిర్లక్ష్యంగా బయట ఉంచకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. చోరీ చేసిన వాహనాల కొనుగోలు, విక్రయాల్లో ఎవరైనా పాలుపంచుకున్నా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## నేషనల్ హైవే అధికారులతో ఎంపీ రఘునందన్ రావు సమీక్ష

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)**



సిద్దిపేట బై పాస్, రామాయంపేట ఫారెస్ట్ మధ్యలో రామాయంపేట బై పాస్,జాతీయ రహదారి 765 డిజి లో నిలిచిపోయిన రోడ్డు పనుల వేగవంతం చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులు, కన్సల్టెన్సీ కంపెనీతో సమీక్ష నిర్వహించిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు.

## సీఎం రేవంత్ రెడ్డిని పడగొట్టేది ఎమ్మెల్యేలే

- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత..
- బీఆర్ఎస్ నిరసనలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**బాన్సువాడ, /ఆగస్టు 18/ (జన సంఘర్షణ)**




కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రభుత్వ హామీల అమలుపై గ్రామాల్లో తిరిగే పరిస్థితి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిధుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం బాన్సువాడ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతతో చివరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసే పరిస్థితి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. "సీఎం రేవంత్ రెడ్డిని పడగొట్టేది ఎమ్మెల్యేలే" అంటూ బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలు నిరసన కార్యక్రమంలో చర్చనీయాంశంగా మారాయి. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా ఉంటాయని, వాటికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతోందని విమర్శించారు.

**పోచారం శ్రీనివాస్ రెడ్డిపై విమర్శలు....**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై కూడా బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్ర విమర్శలు చేశారు.... కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌లో కొనసాగి, ప్రభుత్వం మారిన అనంతరం కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే పార్టీ మారారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నిలిచిపోయిన సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజి గౌడ్, జుబేర్, శ్రీనివాస్ రావు, అంజిరెడ్డి, ధర్మతేజ, తేళ్ల రవి యువసేన ప్రతినిధులు, జిల్లపల్లి ఫారం నాయకులు, డాక్టర్ ఎం.ఏ. అకీమ్, సూద్దాం నవీన్, మోచి గణేష్, రమేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు..

- 10.75 లీటర్ల మద్యం స్వాధీనం
- అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

**దుబ్బాక, ఆగస్టు 18 (జనసంఘర్షణ):** అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రెండు బెల్ట్ షాపులపై దుబ్బాక పోలీసులు దాడులు నిర్వహించి 10.75 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలక పరిధిలోని దుంపలపల్లి నాలుగో వార్డులో సోమవారం రాత్రి ఈ



తనిఖీలు జరిగాయి. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు.... దుబ్బాక సీఐ రాజేష్, ఎస్‌ఐ కీర్తిరాజు, ఎస్‌ఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దుంపలపల్లి నాలుగో వార్డులో అక్రమ మద్యం విక్రయాలపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కోల రాజు ఇంటిపై దాడి చేయగా 8.25 లీటర్ల మద్యం పట్టుబడింది.... అనంతరం ఉప్పునూతల రవి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 2.5 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. రెండు ప్రాంతాల్లో కలిపి మొత్తం 10.75 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కోల రాజు, ఉప్పునూతల రవిపై కేసులు నమోదు చేస్తున్నట్లు సీఐ రాజేష్ వెల్లడించారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం, బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గ్రామాలు, పట్టణాల్లో అక్రమ మద్యం విక్రయాలపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఘనంగాదాట్ల వెంకట సీతపతి రాజు పదో వర్ధంతి

- విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన నాయకులు, గ్రామ పెద్దలు
- అడ్వాకెట్ సి హెచ్ సతీష్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం, ఆగస్టు 18(జనసంఘర్షణ) :



చర్ల మండలం, సత్యనారాయణ పురం లో,దాట్ల వెంకట సీతపతి రాజు పదో వర్ధంతి వేడుకలను చర్ల మండలం సత్యనారాయణ పురం గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనను స్మరించుకుంటూ పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ దాట్ల వెంకట సీతపతి రాజు సమాజానికి చేసిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాందటి అచ్యుత శ్రీనివాస రాజు, భూపతి రాజు శ్రీరామ రాజు, దీనసరపు సంజీవ రెడ్డి, సాగి శ్రీనివాస రాజు, సి.వి. రమణ, చీమలమర్రి మురళి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆవుల శివప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దాట్ల వెంకట సీతపతి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...376 ఘనంగా నిర్ణయించారు

రుద్రూర్: ఆగస్టు 18( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. సామాన్యుల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గోల్కొండలోని జమీందారుల పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టి విరోచిత పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగిందిని తెలిపారు. ఈరోజు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, గౌడ సంఘం అధ్యక్షులు గుండూరి విఠల్ గౌడ్, గౌడ కులస్తులు సుదర్శన్ గౌడ్, గుండూరి ప్రశాంత్ గౌడ్, అక్బర్ నగర్ మారుతి గౌడ్, సులేమాన్ నగర్ గంగా గౌడ్, బొప్పాపూర్ నర్సాగౌడ్, అక్బర్ నగర్ అశోక్ గౌడ్, రాజు గౌడ్, గుండూరి శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీను గౌడ్, రామ గౌడ్, నారా గౌడ్, పత్తి రాము, బీఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గౌడ్స్ కుల సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు

జన సంఘర్షణ న్యూస్:18 ఆగస్టు






రుద్రూర్ మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. సామాన్యుల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గోల్కొండలోని జమీందారుల పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టి విరోచిత పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగిందిని తెలిపారు. ఈరోజు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, గౌడ సంఘం అధ్యక్షులు గుండూరి విఠల్ గౌడ్, గౌడ కులస్తులు సుదర్శన్ గౌడ్, డి. సతష్ గౌడ్, రాజు గౌడ్, సుదర్శన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీను గౌడ్, రామ గౌడ్, నారా గౌడ్, పత్తి రాము, మారుతి గౌడ్ , ,లింగం గౌడ్ , అశోక్ గౌడ్ ,బీఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# హవెలిఘనాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

- సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి.
- రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా.
- సీసీ కెమెరాల ఏర్పాటు, బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలి.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)







వార్షిక తనిఖీల్లో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం హవెలిఘనాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కిట్‌ను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ,నేరాల దర్యాప్తు,రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు,పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు.ఎఫ్ఐఆర్‌ల నమోదు, స్టేషన్ డైరీలు,రౌడీ, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు,వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య నమోదు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్లలో కేసుల పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని ఎస్పీ సూచించారు.వ్యాపార సంస్థలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. యువతను డ్రగ్స్,ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.రౌడీషీటర్లు,సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని, నేరాల నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు.సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటు సిబ్బంది వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం,సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి,ఎస్ఐ సత్యనారాయణ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ


ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి రాజు, మెదక్ జిల్లా కోఆర్డినేటర్ వరప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కరుణాకర్, డి వో ఆఫీస్ సిబ్బంది తన కార్యాలయంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా డి ఈ ఓ రాజు మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల సాధారణ పాఠశాలలు లేదా కళాశాలల్లో విద్యనుకొనసాగించలేకపోయిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఒక మంచి ప్రత్యామ్నాయ అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు,గృహిణులు,వివిధ కారణాల వల్ల రెగ్యులర్ విద్యను కొనసాగించలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టి ఓ ఎస్ ఎస్ ద్వారా ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్,కోర్సుల్లో ప్రవేశం పొందే అవకాశం ఉందని,అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కూడా ఈ అవకాశంపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)



భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మెదక్ జిల్లా కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా వారి చిత్రపానికి పూలమాల వేసి పుష్పాంజలి గతించి నివాళి అర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి,దొరల అరాచకాలను, మొగలాయిల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన ధీరుడు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. ధైర్యం, ఆత్మగౌరవం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పదధికారులు జిల్లా నాయకులు మండల పట్టణ అధ్యక్షులు సర్పంచులు కౌన్సిలర్లు మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట నియోజకవర్గం, ఆగస్టు 18(జనసంఘర్షణ):






అశ్వారావుపేట అణగారిన వర్గాల కోసం నిలబడి ప్రజల గౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆయన చూపిన ధైర్యం పట్టుదల ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో మండల గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సినీ హీరో సుమన్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన గొప్ప నాయకుడని అన్నార అప్పటి పరిస్థితుల్లో పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసి వాటికి వ్యతిరేకంగా నిలబడిన ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఆయన పేరు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని ప్రజల కోసం పోరాడిన ప్రతి మహనీయుడి చరిత్రను మన పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి మార్పు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు కష్టాలు వచ్చినప్పుడు వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగడం ఇతరులకు అండగా నిలవడం వంటి మంచి లక్షణాలను మహనీయుల జీవితాల నుంచి నేర్చుకోవాలని అన్నారు అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఈ విగ్రహం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ ఆయన చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకొని అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన మండల గౌడ సంఘం ప్రతినిధులను అభినందించారు భవిష్యత్ తరాలు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు అవకాశం..

◆ **నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ....**

నిజామాబాద్,/ ఆగస్టు 18/ (జన సంఘర్షణ ): తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రెండు నెలల ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అర్హత కలిగిన అభ్యర్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగ నియామక పరీక్షలకు ఉపయోగపడే విధంగా శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**స్క్రీనింగ్ టెస్ట్ వివరాలు**

తేదీ: 23-08-2026, ఆదివారం

సమయం...: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు

పరీక్ష విధానం: ...లిఆబ్జెక్టివ్ పద్ధతిలో 200 మార్కులకు

**పరీక్ష కేంద్రాలు:.....**

1- నిజామాబాద్ డివిజన్: విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి

2- ఆర్మూర్ డివిజన్: క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజ్

3- బోధన్ డివిజన్: జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజ్....

**శిక్షణ ఎప్పటి నుంచి?.....**

స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు 01-09-2026 నుంచి 31-10-2026 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. రెండు నెలల శిక్షణలో భాగంగా 10 గ్రాండ్ టెస్టులు నిర్వహించడంతో పాటు, అభ్యర్థులందరికీ ఉచిత స్టడీ మెటీరియల్ అందజేయనున్నారు.

పూర్తిగా ఉచితం.....

ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.



దరఖాస్తు విధానం....

అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించే గూగుల్ ఫామ్ లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం క్రాంతి: 99519 43656, 87125 33273 నంబర్లను సంప్రదించాలని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.

# మెదక్ నియోజకవర్గంలో స్థానిక పరిశ్రమలు కోసం ఎంఈఎస్ ఐసి క్లస్టర్లును ఏర్పాటు చేయాలి

◆ **బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బట్టి ఉదయ్ అన్నారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ) మెదక్ ప్రాంత యువత ఉద్యోగాల కోసం బయటికి వెళ్లకూడదని ఉద్యోగాలే మెదక్‌కు రావాలని (తెలంగాణ రక్షణ సేన )టీఆరెఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్ అన్నారు. మెదక్ జిల్లా యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తీసుకొచ్చిన మ్యాజిక్ మెదక్, ఎంప్లాయిమెంట్ స్కిల్స్-- ఇండస్ట్రీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ అభినందించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లడుతూ యువతలో నైపుణ్యాలు, విద్యార్హతలకు అనుగుణంగా పరిశ్రమల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేయాలనే మ్యాజిక్ ఆలోచన అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఎంఐఎస్ ఐ సి ద్వారా యువతను ఉద్యోగాలతో అనుసంధానం చేయడంతో పాటు, ఆ ఉద్యోగాలు మెదక్ నియోజకవర్గంలోనే అందుబాటులో ఉండేలా స్థానిక పారిశ్రామిక వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందనిచెప్పారు. మెదక్ నియోజకవర్గంలోని యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాల కోసం నర్సాపూర్, సంగారెడ్డి,పటాన్‌చెరు, మేడ్చల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. ఉద్యోగం మెదక్ యువత కోసం స్థానికంగా లేకపోతే,ఉద్యోగం కోసం యువత ఇతర ప్రాంతాలకు వెళ్లడం తప్పనిసరి అవుతుందని స్థానిక ఉపాధి లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించలేని పరిస్థితిని సృష్టిస్తుందని మండిపడ్డారు. మెదక్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో స్థానిక వనరులు, నైపుణ్యాలు, వ్యవసాయ ఆధారిత అవకాశాలు, సేవారంగం మార్కెట్ అవసరాలను గుర్తించి ఏర్పాటు చేసేలా ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని బట్టి అజయ్ కోరారు. ఇది అమలైతే స్థానిక యువతకు ఉద్యోగాలు మాత్రమే కాకుండా,స్థానికంగా చిన్న వ్యాపారాలు,అనేక రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం




ఉందన్నారు. మెదక్ ప్రాంతంలోని రహదారి, రైల్వే మరియు భౌగోళిక అనుసంధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి డ్రై పోర్ట్/ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని బట్టి అజయ్ కోరారు. పారిశ్రామిక అభివృద్ధికి బలమైన రోడ్డు కనెక్టివిటీ అవసరమని నియోజకవర్గాన్ని భవిష్యత్‌లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలంటే మెరుగైన హైవే కనెక్టివిటీ అత్యవసరమని అయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మెదక్ ప్రాంతానికి బలమైన జాతీయ రహదారి అనుసంధానం కల్పించే అవకాశాలపై సమగ్ర సాంకేతిక అధ్యయనం చేపట్టాలని ఆయన కోరారు.మెదక్ యువత భవిష్యత్తు కోసం ఒక నిర్మాణాత్మక సూచన. ప్రభుత్వం,అధికారులు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమలు, యువత కలిసి పనిచేస్తే మెదక్‌ను బలమైన ఉపాధి కేంద్రంగా మార్చడం సాధ్యమే అని బట్టి అజయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం : ఎమ్మెల్యే జారె

జన సంఘర్షణ 18.08.2026 - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్ర ఆవిష్కరణ ఘనంగా ముగిశాయి. అణగారిన వర్గాల కోసం నిలబడి ప్రజల గౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆయన చూపిన ధైర్యం పట్టుదల ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో మండల గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సినీ హీరో సుమన్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన గొప్ప నాయకుడని అన్నారు. అప్పటి పరిస్థితుల్లో పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసి వాటికి వ్యతిరేకంగా నిలబడిన ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ప్రజలకు



అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు ఆయన పేరు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని ప్రజల కోసం పోరాడిన ప్రతి మహనీయుడి చరిత్రను మన పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగ తీసుకొని సమాజంలో మంచి మార్పు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగడం ఇతరులకు అండగా నిలవడం వంటి మంచి లక్షణాలను మహనీయుల జీవితాల నుంచి నేర్చుకోవాలని అన్నారు.

అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఈ విగ్రహం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ ఆయన చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకొని అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల గౌడ సంఘం ప్రతినిధులను అభినందించారు భవిష్యత్ తరాలు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. విగ్రహావిష్కరణకు వచ్చిన సినీ హీరో సుమన్ శాలువాతో సన్మానించి పూల మొక్క ఇచ్చినారు మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, గొల్లపల్లి లక్ష్మీ నరసింహ గౌడ్, డాక్టర్ కౌన్సిలర్ ఉదయ జ్యోతి ప్రసాద్ భూక్య, కాసాని చంద్రమోహన్ పద్మ, కౌన్సిలర్ మోర్ల రాజేశ్వరి వెంకన్న, కౌన్సిలర్ ఈడ మోహన్ గోపికృష్ణ, కో ఆప్షన్ గౌస్ డాక్టర్, గౌడ సంఘం నాయకులు తాళం సూరి, ఆరేపల్లి సాంబ, ఆరేపల్లి రాము, ఆరేపల్లి గోవింద్.

# ఆర్థిక శాఖలో ఉన్న ఫైల్‌ను వెంటనే ఆమోదం చెయ్యాలి

◆ **లంబాడి హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి నరసమ్మ మద్దతు తెలిపారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ) సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు నిరవధిక శాంతియుత సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసమ్మ మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైదాన ప్రాంతంలో ఉన్న 15 జిల్లాలలో 54 గిరిజన ఆశ్రమ పాఠశాలలో 339 మంది ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారని గిరిజన ఆశ్రమ హాస్టల్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజశ్వరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో 22,000 మంది విద్యార్థులు చదువుచున్నారని మెదక్ జిల్లాలో మూడు ఆశ్రమ పాఠశాలలో మహమ్మదాబాద్, కౌడిపల్లి, టేక్మాల్ లలో ఉన్నాయాని తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు పదివేల జీతం చెల్లిస్తున్నారని వారి యొక్క డిమాండ్ లు ఆర్థిక శాఖలో ఉన్న ఫైల్ ను వెంటనే ఆమోదం చేయాలి. సీఆర్ టి (సి ఆర్ ఐ)ఉపాధ్యాయులతో సమానమైన వేతనాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్లను న్యాయం జరిగే విధంగా చేయగలరని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాట్లు వారు తెలిపారు.



# మనిషన్నవాడు నిజజీవిత పోకడలకు ఆదర్శం కావాలి!!

◆ **చెప్పాలనుకున్నది నిర్భయంగా.. చెప్పకపోవడం పిరికి బంధ లక్షణం!**

◆ **తను చెప్పాలనుకున్నది ధైర్యంగా చెప్పేవాడే... గుండె ధైర్యంతో నిలవ గలిగేవాడు**

జనసంఘర్షణ ప్రతినిధి, విశాఖపట్నం, ఆగస్టు 18,2026




నీతి, నిజాయితీలు కలవాడుగా... ఖ్యాతి పొందుతాడు అనడం చెప్పుకోదగ్గా విషయం!
నిజాన్ని నిప్పుతో...పోల్చడం ఎన్నాళ్ళని దాచినా ఆది
నివురు గప్పిన నిప్పుగానే ఉంటుంది అనడం పరిపాటి!
సమస్యకు భయపడి ఎంత దూరం పారిపోతావ్ !
సమస్యకు ఎదునిలిచి, పరిష్కారమార్గాన్ని పరిశోధిస్తే , సమస్య
సుగమనం అవుతుంది!
ఆలోచనచేయి.. అరాటపడక!
అనునిత్యం ప్రస్తావించు నిజం కొరకు నిస్తేజమై నివేదించి, నిలవరించు
ఆది నిజమై నీ ముందు సాక్షాత్కరిస్తుంది ఇది నిజం!
అన్నింటికన్నా పదునైన ఆయుధం! లక్ష్యం!! ఆ లక్ష్యం నీలో అనుక్షణం ఆవేశాలకు ఆజ్యం పోస్తూ..నిన్ను ముందుకు ఉరకలు వేసే స్థైర్యాన్ని నీకు ఆపాదిస్థూ.. నీ లక్ష్యాన్ని, గుర్తుచేస్తుంది!
అనుకున్నది సాధించే తీరు,
గమ్యాన్ని..గురిచూసి వదిలే బాణంలా. పదునైనదిగా ఉండాలి!!
ప్రత్యర్థికి ఎన్నడూ..తల వంచకూ.. భయపడకు
సాధ్యమైనంతవరకూ ఎదుటి వాడిని కళ్ళతో...భయపెట్టే లౌక్యాన్ని అలవరచు కోవడం
నీలో...ధీరత్వానికీ నిదర్శనం!
నీలో నిగూఢమైన ఆశయ సాధనకు, ఎదుటివారి సంరక్షణ నీ ధ్యేయానికి తార్కాణం!!
ఇద్దరి వ్యక్తుల మధ్య త్వరగా ప్రేరణ కలిగేది అభిమానం!
మానవత్వం మంటగలిసిన నాడు మనలో...
మంచి, చెడుల విచక్షణా జ్ఞానం కోల్పోవడం జరుగుతుంది.
మనిషిగా మానవతా దృక్పథంతో... సభ్య సమాజానీక నీ వంతు చేయూత ఇవ్వగలిగిననాడు
మనుష్యుల్లో.. దేవుడుగా ప్రతిష్టించబడడం తను చేసుకున్న అదృష్టం!
సాయం చేయడం అందరికీ చేతకాదు, తనుచూసింది తప్పయినా, ఒప్పైనా... చెప్పడం కూడా చేతకాదు అంటే మనకెందుకులే...
అన్న నిశ్శక్తికి, అభద్రతకు ప్రేరణ కలుగుతుంది.
ఇదే తీరులో... సామాజిక సౌలభ్యతకు
భంగం కలిగేలా ఎవరికి వారు అదే రీతిలో...
పో..గలిగిన నాడు మనుషుల మధ్య
బంధాలు, బాంధవ్యాలు మరులు
గొలిపెదేట్లా...!
నేనున్నాను అన్న మనో.. ధైర్యాన్ని
ఇవ్వగలిగిననాడు
ఆత్మ సైర్యంతో..ముందుకు
అడిగేయగలగడం తనలో
మనో నిబ్బరానికి నిదర్శనం!!
ఏది ఏమైనా...సాటివారికి ఏ సాయం చేయక
పోయినా... కనీసం మాటసాయం చేయడ
మన్నది మానవతా దృక్పథం!
ఎదుటవాడు కష్టకాలంలో ఉంటూ నానా
అవస్థలు పడుతుంటే..సాయచేసి ఆదుకునేది
లేక
చోద్యం చూస్తూ... నిరంకుశ ధోరణితో
నీ వికట చూపులేల !!




నీదీ...మానవ జన్మేనా...
నీవూ...మనిషి వేనా...
నీకూ...మానవత్వం అంటూ..ఉందా...!
ఉంటే! ఎక్కడా..ఏదీ!!
ఎన్నాళ్ళని భయపడతావ్..!
ఎదిరించి నిలువరించే
ధైర్యం లేదా...నీలో..!
భయపడుతున్న కొలదీ
భయపెడుతూనే..
ఉంటుందీ..లోకం !!
నీలో.. ధైర్యాన్ని ఆహ్వానించు!
చేతికున్న ఐదు వేళ్ళను
కలిపి పిడికిలి బిగించి
పులి పంజా మాదిరిగా
విసిరితే, నీ..వేంటో ,
నీ.. బలమేమిటో...తెలుస్తుంది!
మనిసన్నవాడికి నిస్సహాయత పనికిరాదు
అదే..నీ..బలహీనత!
నీ హృదయాంతరాల్లో...
చుట్టి ముట్టి ఉన్న ఖండరాలన్నింటినీ ఉత్తేజ పరచు,
గుండె ధైర్యాన్ని పునరంకితం చేయి !
ఎదుటి వాడు. నీతో.. తలపడడానికి
భయపడే విధంగా...
నీలో నూతనశక్తి ఉత్తేజితమై మవ్వాలి !
చెడు చేయకు, చెడు మాట్లాడకు
చెడు చూడకు చెడును ప్రోత్సాహించకు!
మనిషన్నవాడు... నిజ జీవిత పోకడలకు
ఆదర్శం కావాలి!.

మీ
మైలపల్లి నాగరాజు విశాఖపట్నం

# అర్జున అవార్డులకు తెలంగాణ క్రీడాకారులు.. రాష్ట్రానికి గర్వకారణం

- గాయత్రి గోపీచంద్, ధనుష్ శ్రీకాంత్‌లకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్/ఆగస్టు 18/జన సంఘర్షణ

ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులు, షట్లర్ గాయత్రి గోపీచంద్, షూటర్ ధనుష్ శ్రీకాంత్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక కావడం తెలంగాణకు, దేశానికి గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభకు పట్టుదల, అంకితభావం, నిరంతర సాధన తోడైతే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. గాయత్రి గోపీచంద్, ధనుష్ శ్రీకాంత్ సాధించిన ఈ ఘనత రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు మరింత స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ క్రీడా పురస్కారాలు-2025 అందుకున్న విజేతలందరికీ సీఎం ....రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దేశ క్రీడా రంగానికి వారు అందిస్తున్న సేవలు, సాధిస్తున్న విజయాలు ప్రశంసనీయమన్నారు. విజేతల అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల, కృషి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని సీఎం అన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి దేశ ఖ్యాతిని ప్రపంచస్థాయిలో మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభకు అర్జున అవార్డుల



గుర్తింపు రావడం రాష్ట్ర క్రీడా రంగానికి మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుందని క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చిరునవ్వు వెనుక కర్తవ్య నిబద్ధత.. అసాంఘిక శక్తులకు సింహస్వప్నం!....

- పగలు-రాత్రి తేడా లేకుండా విధులు.. ప్రజలకు భరోసాగా నిజామాబాద్ సీపీ పి. సాయి చైతన్య....

నిజామాబాద్ ప్రతినిధి/ఆగస్టు 18/జనసంఘర్షణ)

ఆయన ముఖంలో ఎప్పుడూ చిరునవ్వే..... కానీ విధి నిర్వహణలో మాత్రం కఠినత్వం. ఆయన పేరు వినగానే రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు అప్రమత్తమవుతారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పిస్తూ.. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న అధికారి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్.

**పగలు.. రాత్రి అనే తేడా లేకుండా......**

పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సాయి చైతన్య ముందుకు సాగుతున్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని సమాచారం అందితే, ముందుగానే అప్రమత్తమై పరిస్థితులను పర్యవేక్షించడం ఆయన పనితీరులో ప్రత్యేకతగా నిలుస్తోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా సున్నితమైన.. ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. ముఖ్యంగా నిజామాబాద్ బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో రాత్రివేళల్లో స్వయంగా పర్యటిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలించడం, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచడం ద్వారా అక్రమార్కుల్లో భయం కలిగిస్తున్నారు.

**ఎప్పుడు వస్తారో.. ఎవరికీ తెలియదు!...."**

సీపీ సాయి చైతన్య ఆకస్మిక పర్యటనలు పోలీస్ శాఖలోనే ప్రత్యేక చర్చనీయాంశంగా మారాయి. ఏ సమయానికి ఆయన రోడ్డుపైకి వస్తారో, ఏ ప్రాంతాన్ని తనిఖీ చేస్తారో ముందుగా తెలియని విధంగా ఆయన పర్యటనలు కొనసాగుతున్నాయి. రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు, సున్నితమైన ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళల్లోనూ తనిఖీలు నిర్వహిస్తూ పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వివరాలను తెలుసుకోవడంతో పాటు వారి కదలికలపై ఆరా తీస్తూ, నేరాల నియంత్రణకు అవసరమైన సమాచారాన్ని సేకరించేలా సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

**అక్రమాలకు తావులేకుండా కఠిన వైఖరి....**

పోలీస్ శాఖలో క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న సీపీ.... విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలు, అవినీతికి ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదనే స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ సిబ్బంది కూడా నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించేలా పర్యవేక్షిస్తున్నారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొనసాగుతున్న అనుమతిలేని కార్యకలాపాలు, అనుమానాస్పద కదలికలపై దృష్టి సారిస్తూ సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.




**ప్రజల సమస్యలే.. తన బాధ్యత...**

ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నారు. "ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత".. అనే భావనతో పనిచేస్తూ, ఆపదలో ఉన్నవారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పిస్తున్నారు.

**టాప్-100 పోలీస్ చీఫ్‌లలో గుర్తింపు....**

ప్రజాసేవలో అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వం, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలను గుర్తిస్తూ సాయి చైతన్య ఐపీఎస్ దేశంలోని టాప్-100 పోలీస్ చీఫ్‌లలో స్థానం సంపాదించారు. ఫేమ్ ఇండియా-ఏషియా పోస్ట్ సంస్థలు అందించిన ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఆయన సేవా ప్రస్థానానికి లభించిన అరుదైన గౌరవంగా నిలిచింది. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ శాంతిభద్రతలను కాపాడటంతో పాటు సమాజాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషికి ఈ గుర్తింపు నిదర్శనంగా నిలుస్తోంది.



**పోలీస్ శాఖకు గర్వకారణం....**

విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతాయుతమైన వైఖరి, సమర్థవంతమైన నిర్ణయాలు, నాయకత్వ లక్షణాలతో సాయి చైతన్య ప్రత్యేక గుర్తింపు పొందారు. చిరునవ్వుతో ప్రజలకు భరోసా.. విధుల్లో కఠినత్వం.. శాంతిభద్రతల విషయంలో రాజీలేని వైఖరి ఆయన పనితీరుకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచుతున్న సాయి చైతన్య సేవలు.... నిజామాబాద్ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# ఆగస్టు 19న తుడుం దెబ్బ రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ పిలుపు నార్నూర్

- షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలలో ఆదివాసీలకు అన్యాయం
- 29 శాఖలలో జీవో 3 తో సహా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ కలిపి ప్రత్యేక చట్టం చేయాలి
- కానిస్టేబుల్ ఉద్యోగాలలో 109 జీవో ప్రకారం 75 % వాట మాది మాకు ఇవ్వాలి
- ఏజెన్సీ డి ఎస్ సి నిర్వహణ చేయాలి
- ఐటీడీఏ ల ద్వార ఏజెన్సీ ఉద్యోగాల భర్తీ చేయాలి

ఆదిలాబాద్ జిల్లా, నార్నూర్ మండలం, ఆగస్టు 18(జనసంఘర్షణ):



ఆదివాసి సంఘాలు ప్రజాసంఘాలు వాణిజ్య సంఘాలు వ్యాపార సంఘాలు ఈ బందును సహకరించాలని,నార్నూర్ మండల కేంద్రంలో 19-08-2026 రేపటి బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. అలాగే రేపటి శాంతియుత బంద్ కు పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ బ్యాంక్ సిబ్బంది వ్యాపార కమిటీ బంద్ సహకరించాలని వ్రాతపూర్వకంగా సమాచారం ఇవ్వడం జరిగింది.రేపటి శాంతియుత బంద్ కు మండల ప్రజలు సహకరించాలి. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షులు కనక ప్రభాకర్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్ రావ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేందుర్ దీపక్, మండల అధ్యక్షుడు అడా శ్రీరామ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు అర్క గోవింద్, ఏ వి ఎస్ పి ప్రధాన కార్యదర్శి సేడ్మకి వినోద్ స్థానిన నాయకులు మడావి ఆనంద్ రావ్, పుసం రాము తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా జింక్ పిచికారీపై రైతులకు అవగాహన

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జన సంఘర్షణ)




మెదక్ పట్టణంలోని నర్సికేడ్ శివారులో ఆత్మ పథకం కింద మంగళవారం వ్యవసాయ అధికారులు వరి సాగులో నానో యూరియా మరియు జింక్ పిచికారీ చేసే విధానంపై రైతులకు ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. స్థానిక రైతు దాదాయపల్లి సాయిలు తన నేరుగా విత్తిన వరి పొలంలో నానో యూరియా జింక్ మిశ్రమాన్ని నీటిలో ఏ విధంగా కలపాలి, ఏ పద్ధతిలో పిచికారీ చేయాలో రైతులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొని, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తో పాటు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూనానో యూరియా ఉపయోగాలు:సాంప్రదాయ యూరియా వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు (సుమారు 50 శాతం వరకు). నేల మరియు నీరు కాలుష్యం బారిన పడకుండా రక్షించవచ్చు.మొక్కల ఆకులు నానో యూరియాను వేగంగా పీల్చుకోవడం వల్ల త్వరగా ఫలితం కనిపిస్తుందని తెలిపారు.జింక్ లోపంతో ఆకులు తెల్లగా మారడం లేదా తుప్పు పట్టినట్లు కావడాన్ని నివారిస్తుంది.మొక్కల్లో కిరణజన్య సంయోగక్రియ మెరుగుపడటానికి వేరు వ్యవస్థ బలపడటానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

**నేరుగా విత్తిన వరి సాగు ప్రయోజనాలు:**

నారు పోసి నాట్లు వేసే పద్ధతితో పోలిస్తే నీటి వినియోగం చాలా వరకు తగ్గుతుందన్నారు. కూలీల ఖర్చు ఆదా అవుతుంది మరియు పంట త్వరగా చేతికి వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.

# చర్ల పోలీస్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగస్టు 18(జనసంఘర్షణ):

చర్ల పోలీస్ క్రీడా మైదానంలో, జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్‌ను ఒలంపిక్స్ ఫ్లాగ్ ను ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించిన చర్ల ఎస్ హెచ్ ఓ ఆలేం రాజు వర్మ, ఎస్ ఐ నర్సిరెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కే మహీధర్ ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 26,27 తారికులలో వరంగల్లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధిస్తారు. ఈ సందర్భంగా మహీధర్ మాట్లాడుతూ.. జిల్లా హెడ్ క్వార్టర్ లో తప్పితే ఇటువంటి క్రీడమైదనం ఎక్కడ లేదు ఇక్కన నిర్మించిన 400 మీటర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంతో అనువుగా ఉంది, అని ఇటువంటి మైదానంను అందించిన పోలీస్ శాఖ సీఐ రాజు వర్మ కి ఎస్ ఐ లు నర్సిరెడ్డి, కేశవ్ కు ప్రజలకు అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పీడీ ఈశ్వర్ శ్రీను ఏఎస్ఓ పీడీ కే వెంకటనారాయణ జిల్లా అథ్లెటిక్స్ కోచ్ లు నాగరాజు ప్రసాద్ పిఇటీ రవీందర్ మరియు కోచ్ లు పాల్గొన్నారు.

# వాడబలిజ నాయకులకు ఆన్ ఏ ఎఫ్ స్టేట్ బాధ్యతలు

విశాఖపట్నం, ఆగస్టు 18(జనసంఘర్షణ):




స్థానిక పౌరగ్రంధాలయం విశాఖపట్నంలో, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్మెన్ ఆన్ ఏ ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆన్ ఏ ఎఫ్ ను మరింతగా విశ్రుతపరచే నేపథ్యంలో విశాఖపట్నం జిల్లాల నుండి కులపరంగా ముఖ్య భూమిక పోషిస్తున్న వ్యక్తుల యొక్క సేవలను వినియోగించుకునేందుకు మైలపల్లి నాగరాజు ని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గాను చింతకాయల వెంకట రమణ ను విశాఖ పచ్చిమ నియోజక వర్గం అధ్యక్షులు గా నియమింపచేయడం జరిగింది.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ...

- ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు..
- పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి...

కోటగిరి, /ఆగస్టు 18 /(జన సంఘర్షణ):






ఉమ్మడి కోటగిరి మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గ వీ=రూా ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక అసమానతలకు...... వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల జీవితాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ఎంఆర్పీఎస్ ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు లాలయ్య, శ్రీను (వార్డు మెంబర్), పోశెట్టి, సుధాకర్, విజయ్, శంకర్, కిరణ్, పోశెట్టి కన్నం సాయిలు తదితరులు పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నిర్వహించిన.... ఈ కార్యక్రమం మండల కేంద్రంలో సామాజిక చైతన్యాన్ని, ఐక్యతను చాటుతూ ఉత్సాహంగా సాగింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
19 ఆగస్టు 2026

# దృశ్య బంధనం

హైదరాబాద్ సిటీ ప్రతినిధి అంజిబాబు నాగుల, ఆగస్టు 18, (జన సంఘర్షణ):





కాలాన్ని నిలిపే అద్భుతం
రెప్పపాటులో క్షణాన్ని,శాశ్వతంగా బంధించే మాయాజాలం
కంటికి కనిపించే రూపాల వెనుక
కనిపించని జ్ఞాపకాలనిధి
భాషతో పనిలేని భావచిత్రం
మాటలు రాని మౌన గీతం
ప్రతి క్షణాన్ని కావ్యంగా మలిచే సృజనశీలి ప్రతిచిత్రం
అక్షర రహిత దృశ్య కావ్యం ప్రతిచిత్రం... ఎంత విచిత్రం
నవ్వులు... కన్నీళ్ళు..
ఆనందాలు విషాదాలు
బోసి నవ్వులు ముదిమి ముసుర్లు
ప్రకృతి పరువాలు ప్రళయాలూ...ఒకటేమిటి
చిత్రబందం లో బందింపబడిన దృశ్య బందన చిత్రాలెన్నో.. ఎన్నెన్నో...
ఒక్క క్లిక్‌తో ప్రపంచాన్ని చుట్టేసి
మనసు మూలల్లోని భావాలను తట్టి లేపి
నిన్నటి నిజాలను నేటికీ సజీవంగా ఉంచే
ఛాయాచిత్ర కళకు వందనం!
(ప్రపంచ పోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు!)

**కొందూరి. కోటిబాబు**
**హైకోర్టు అడ్వకేట్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్.**

# అత్యవసర సమయంలో రక్తదానం.. మానవత్వం చాటుకున్న యువకుడు

- **సుమిత్రకు రక్తం అందించి ఆదర్శంగా నిలిచిన సాయి కిరణ్**

పోతంగల్/, ఆగస్టు 18 (జన సంఘర్షణ):



అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసి ఓ నిండు ప్రాణానికి అండగా నిలిచాడు పోతంగల్ గ్రామానికి చెందిన యువకుడు సాయి కిరణ్. పోతంగల్ మండలం జల్లపల్లి గ్రామానికి చెందిన సుమిత్ర అనే పేషెంట్‌కు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసరంగా దీంజవ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న సీతలే రమేష్ అన్నను కుటుంబ సభ్యులు సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రక్తదాత కోసం ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న పోతంగల్ గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి కిరణ్ తాను రక్తదానం చేస్తానని ముందుకు వచ్చారు. వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సుమిత్రకు అవసరమైన దీంజవ రక్తాన్ని దానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన సాయి కిరణ్ మానవత్వాన్ని చాటుకున్నారు.. రక్తదానం చేసి ఒక కుటుంబానికి అండగా నిలిచిన ఆయన సేవను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సుమిత్ర కుటుంబ సభ్యులు సాయి కిరణ్‌కు, సీతలే రమేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం.. రక్తదానం మహాదానం" అంటూ స్థానికులు సాయి కిరణ్ సేవాభావాన్ని కొనియాడారు.

## పోతంగల్ మండల కేంద్రంలో ఎస్ఆర్ఐ 100 శాతం పూర్తి..

- **జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం**
- **అధికారులు, పోతంగల్ మండల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులకు డా. ఎం.ఏ. హకీమ్ కృతజ్ఞతలు...**

పోతంగల్, ఆగస్టు 18 (జన సంఘర్షణ):



బిఆర్ఎస్ పెద్దలు డాక్టర్ ఎంఏ అకీమ్

పోతంగల్ మండలంలోని జిల్లపల్లి ఫారం గ్రామంలో ఎస్ఆర్ఐ కార్యక్రమం 100 శాతం పూర్తిచేసుకుని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా గ్రామ ప్రజల తరఫున సంబంధిత అధికారులకు, గ్రామ పెద్దలకు, బీఆర్ఎస్ నాయకులకు సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ నాయకుడు డా. ఎం.ఏ. హకీమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఆర్ఐ కార్యక్రమాన్ని లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయడంలో అధికారులు, గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థుల సహకారం, అధికారుల కృషి వల్లే జిల్లపల్లి ఫారం గ్రామం 100 శాతం పూర్తి చేసి జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించగలిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఇదే విధమైన ఐక్యతతో ముందుకు సాగాలని డా. ఎం.ఏ. హకీమ్ ఆకాంక్షించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ పాపన్న గౌడ్

- **కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో 376వ జయంతి వేడుకలు**

కోటగిరి/ ఆగస్టు 18 /జన సంఘర్షణ



తెలంగాణ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను కోటగిరి మండల గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోటగిరి మండల కేంద్రంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి సొసైటీ సభ్యులు, గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడ మండల ప్రధాన కార్యదర్శి ఏ. గంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులంలో జన్మించినప్పటికీ కేవలం ఒక వర్గం కోసం కాకుండా సామాన్యులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప తెలంగాణ వీరుడని కొనియాడారు. నాటి గోల్కొండలో జమీందారులు, జాగీర్దారులు, పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజల్లో ఆత్మగౌరవ స్ఫూర్తిని నింపారని అన్నారు. గోల్కొండ కోటపై పాపన్న గౌడ్ జెండా ఎగురవేసి తన వీరత్వాన్ని చాటుకున్నారని...., ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం, ప్రజలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ..ప్రభుత్వం ఆవిష్కరించనున్న కార్యక్రమానికి కోటగిరి మండలానికి చెందిన గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టీసీఎస్ అధ్యక్షులు డి. శంకర్ గౌడ్, సెక్రటరీ ఎస్. సాయిబాబా గౌడ్, మాజీ అధ్యక్షులు టి. భూమా గౌడ్, ఏ. విట్టల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం మండల అధ్యక్షులు బి. వెంక గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్, సాయి కృష్ణ గౌడ్, నరేష్ గౌడ్, యాదగిరి గౌడ్ తదితర కల్లుగీత కార్మికులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా

- **పాపన్న గౌడ్ ఆశయాలే స్ఫూర్తిగా ముందుకు సాగాలి**

వర్ని, ఆగస్టు 18 (జన సంఘర్షణ):



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను వర్ని సంఘం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పట్టుదల, ఆత్మగౌరవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ని మండల సంఘం గౌడ్ కార్యకర్తలు సాయిబాబా గౌడ్, వెంకన్న గౌడ్, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ జయంతి వేడుకలు సామాజిక చైతన్యం, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## బేలాల్ రైల్వే గేట్ వద్ద తాత్కాలిక మార్గం ఏర్పాటు

- **ప్రజల ఇబ్బందులు గుర్తించి రహదారి చదును చేయించిన సర్పంచ్ బోయి ప్రశాంతి తిరుమలేష్**

బోధన్, /ఆగస్టు 18/ (జన సంఘర్షణ):



బేలాల్ రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన రహదారి మూసివేయడంతో పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఉట్పల్లి సర్పంచ్ బోయి ప్రశాంతి తిరుమలేష్ ప్రజలకు తాత్కాలికంగా రాకపోకలు సాగించే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇప్పటికే వర్షాల కారణంగా తాత్కాలిక రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారడంతో, సర్పంచ్ రైల్వే అండర్ బ్రిడ్జి కాంట్రాక్టర్ సహకారంతో రహదారిపై డస్ట్, చిప్స్ వేయించి దగ్గరుండి చదును చేయించారు. గతంలోనూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మొరం వేయించి మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే... వరకు ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక మార్గాన్ని మెరుగుపరచడంపై సర్పంచ్ దృష్టి సారించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, అందుబాటులో ఉన్న వనరులతో రహదారిని ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

# హెచ్‌సీయూలో సీటు సాధించిన బాన్సువాడ విద్యార్థిని అంబిలిపూర్ నమ్రత

- **ఐఏఎస్ కావడమే లక్ష్యం.. కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకుంటానంటున్న ప్రతిభావంతురాలు**

బాన్సువాడ/, ఆగస్టు 18 /జన సంఘర్షణ/



కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తూ బాన్సువాడకు చెందిన కుమారి అంబిలిపూర్ నమ్రత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, పట్టుదలతో ముందుకు సాగుతున్న నమ్రత.. భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. నమ్రత పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించగా, ఇంటర్మీడియట్‌లో నారాయణ కళాశాలలో 970 మార్కులతో 97 శాతంలిఉత్తీర్ణత సాధించారు. దేశవ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు హాజరైన క్యూట్ (జఖజు) పరీక్షలో ప్రతిభ కనబరిచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆంత్రోపాలజీ విభాగంలో సీటు సాధించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉన్నప్పటికీ మెరుగైన ప్రతిభ కనబరిచారు.... ఐదు సబ్జెక్టులకు కలిపి 1,250 మార్కులకు గాను 620 మార్కులు సాధించి హెచ్‌సీయూలో ప్రవేశం పొందారు. డిగ్రీ, పీజీ విద్యను కలిపి ఐదేళ్లపాటు హాస్టల్ వసతితో యూనివర్సిటీలో చదివే అవకాశం లభించింది. ఈ సందర్భంగా నమ్రత మాట్లాడుతూ..."ఐఏఎస్ కావడమే నా ప్రధాన లక్ష్యం. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి నా లక్ష్యాన్ని చేరుకోవాలని సంకల్పించుకున్నాను. ఐఏఎస్‌గా ఎంపికై ప్రజలకు సేవ చేయాలనేది నా కల" అని తెలిపారు. ఇప్పటికే సివిల్స్ ఆన్‌లైన్ కోచింగ్‌కు అడ్మిషన్ తీసుకున్నానని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను ...లిఅధిరోహించవచ్చని నమ్రత తన ప్రతిభతో చాటిచెప్పారు. ఆమె భవిష్యత్తులో ఐఏఎస్‌గా ఎంపికై ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిద్దాం. కాగా, తమ కుమార్తె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించడంపై తల్లిదండ్రులు అంబిలిపూర్ యశోద, రాజు హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె లక్ష్య సాధనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. నమ్రత సాధించిన విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co